మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

రైతు వెన్ను విరిచారు

- ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ ఆహ్వాన సంఘం

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

దేశానికి వెన్నెముక అయిన రైతు వెన్నును పాలకులు విరిచారని ఈనెల 15 నుంచి కర్నూలులో నిర్వహించే ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల ఛీఫ్‌ప్యాట్రన్ ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. శనివారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో ఎపి రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ రైతులను గురించి మాట్లాడే అవకాశం లభించినందుకు తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎక్కువ శాతం సన్న కారు చిన్న కారు కౌలు రైతులే వ్యవసాయాన్ని చేస్తున్నారని చెప్పారు. రైతును ఆదుకునేందుకు ప్రభుత్వాలు బడ్జెట్‌లో సరయిన నిధులు కేటాయించాలన్నారు. ప్రాజెక్టులు నిర్మించకుండా రైతులు వలసలు వెళ్లే విధంగా, ఆకలి చావులు, ఆత్మహత్యలకు పాల్పడే విధంగా చేస్తున్నారని విమర్శించారు. అతివృష్టి, అనావృష్టికి తోడుగా రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర, రవాణా, మార్కెట్ లాంటి సౌకర్యాలు కల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుకు విద్య లేకపోవడంతో వ్యవసాయం ఎలా చేయాలో తెలియక, ప్రభుత్వ పథకాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో అనే విషయాలను పాలకులు అవగాహన కల్పించకపోవడం వల్ల అప్పులలో కూరుకొని పోతున్నారన్నారు. రైతులకు అనుబంధంగా ఉండే పాడి పరిశ్రమతో పాటు, కోళ్ల పరిశ్రమ, పొట్టేళ్ల పరిశ్రమ, చేపల పరిశ్రమ లాంటవి ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం తోడ్పాటును అందించాలని అన్నారు. నకిలీ విత్తనాలు మొదలుకొని, రసానిక ఎరువులు, క్రిమిసంహారక మందులు అన్నీ కల్తీతో రైతులను నష్టాలు పాలు చేస్తున్నారని తెలిపారు. ఈనెల 15,16,17 తేదీల్లో నిర్వహించే ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్‌ను జయప్రదానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల కన్వీనర్ ప్రసాద్ శర్మ మాట్లాడుతూ ఈనెల 3న జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరుగు రాష్ట్ర సదస్సుకు ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకష్ణ అధ్యక్షత వహిస్తారని, ఎఐకెఎస్‌ఉపాధ్యక్షులు టి. సాగర్, మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభ బద్రిశ్వరరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. రైతు సోదరులు , శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ పాలకులు రైతులకు సమస్యలు సృష్టించి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టపెట్టే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇన్సూరెన్స్ ద్వారా రైతులను ఎలా ఆదుకోవాలో తెలియజేసే విధంగా ఈనెల 10న రైతు కవనం కవితా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి ఆహ్వాన సంఘం నాయకులు టి. నరసింహ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ ఆహ్వాన సంఘం ఛీఫ్‌ప్యాట్రన్ డాక్టర్ శంకర్‌శర్మ తదితరులు

పాఠ్యపుస్తకాలు ఇవ్వలేని పాలకులు

- ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్
- కరువు జిల్లాగా ప్రకటించమని అడిగే ధైర్యం ఒక్క ఎమ్మెల్యేకు కూడా లేదు
- మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చాయని, పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యారని విస్తృత పోరాటాలు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ 47వ జిల్లా మహాసభల్లో భాగంగా తొలిరోజు శనివారం పాతబస్టాండ్ నుంచి ధర్నా చౌక్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ధర్నా చౌక్‌లో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ప్రసన్నకుమార్, రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి నరసింహ, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా హాజరయ్యారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలను పెంచి పోసిస్తున్నారన్నారు. నూతన జాతీయ విద్య విధానం ద్వారా మూడు దశాబ్దాలుగా రంగంలో ప్రైవేటీకరణ కార్పోటీకరణ, చోటు చేసుకున్నాయని మన రాష్ట్రంలో 74 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే సుమారు 34లక్షల మంది ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామని, అభివృద్ధి చేస్తామని చెప్పి ఆచరణలో ప్రభుత్వ విద్యా రంగం, ప్రభుత్వ పాఠశాలలు నష్టపోయే చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు రెండేళ్ల గడుస్తున్నా పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు. మధ్యాహ్నం భోజనం రద్దు చేయడం, యూనివర్సిటీలలో పోస్టులు భర్తీ చేయకపోవడం ఇవన్నీ కూడా పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే చర్యలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఇప్పటికే రూ.500 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. డిగ్రీలో సెమిస్టర్స్ విధానం ప్రవేశపెట్టి లేనిపోని ఒత్తిళ్లు విద్యార్థులపై పెట్టారన్నారు. దాదాపు 2.50 వేల మంది బాలికలు విద్యకు దూరమయ్యారన్నారు. 1.80 వేల మంది ప్రవేశాలు పొందలేదన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సరైన ఉపాధ్యాయులు లేక 1.20 వేల మంది డిగ్రీ చేరలేదని తెలిపారు. విస్తృత పోరాటాలకు 27,28,29 తేదీలలో కాకినాడలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ చేస్తున్న పోరాటాలకు సిద్ధం కావాలని మన హక్కులను మనమే కాపాడుకోవాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కర్నూలు జిల్లా కరువుతో కొట్టుమిట్టాడుతుంటే ఒక్క ఎమ్మెల్యేకు కూడా కరువు జిల్లాగా ప్రకటించమని ముఖ్యమంత్రిని అడిగే ధైర్యం లేని వారున్నారన్నారు. పరీక్ష ఫీజులు కట్టుకోలేక పేదవిద్యార్థులు చదువుల కు దూరమవుతున్నారన్నారు. చొక్కా పట్టుకుని మాకు ఎందుకు ఈ హక్కులు కల్పించవని అడిగే హక్కు ఎస్ ఎఫ్ఐకి మాత్రమే ఉందన్నారు. విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు అవ్వాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్‌సాయి, ఉపాధ్యక్షులు సాయి, శీను, రవి సహాయ కార్యదర్శి విజయ్ సంయుక్త జిల్లా కమిటీ సభ్యులు అమర్, మల్లేష్ గౌస్, నగర నాయకులు అబూబాకర్, పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

నగరవనాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నగరవనాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం.. గార్గేయపురం నగరవనమని, పర్యాటకులు నగరవనాన్ని సందర్శించాలని సూచించారు. శనివారం కర్నూలు నగర శివార్లలోని గార్గేయపురం నగరవనంలో పర్యాటక, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజన మహోత్సవంలో కలెక్టర్ సృజన, ఎస్పీ జి.కృష్ణ కాంత్, జెసి నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. డిఐజి సెంథిల్ కుమార్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గార్గేయపురం నగరవనం పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణంతో అలరారుతోందని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. నిత్యం పని ఒత్తిడితో గడిపే అధికారులకు మానసిక ప్రశాంతత కూడా అవసరమన్నారు. అధికారులు ఒత్తిడిని అధిగమించి, మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతగానో అవసరమని తెలిపారు. జిల్లా అధికారులు కొంత సమయం ఒకేచోట గడపడం ద్వారా వారి మధ్య బంధాలు బలపడి, ఒకరి మధ్య ఒకరికి సత్సంబంధాలు కూడా అలవడుతాయని పేర్కొన్నారు. అందుకే నగరవనంలో కార్తీక వన మహోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రెండు, మూడు నెలల్లో ఒత్తిళు మరింత ఎక్కువగా ఉంటాయని, ఈ ఒత్తిళ్లను అధిగమించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సహాయపడతాయని చెప్పారు. ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ... నగరవనంలో కార్తీక వన మహోత్సవం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అటవీ ప్రాంతం తగ్గిపోతోందని, ఇలాంటి తరుణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నగరవనాలను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలు సెలవుల్లో కాలుష్య ప్రాంతాలకు దూరంగా ఉన్న ఇలాంటి ప్రాంతాలకు వచ్చి సమయాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

కార్తీక వనభోజనంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జెసి

పెద్దలకు కట్టబెట్టేందుకే...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ ముసుగులో ప్రభుత్వం తమ అనుయాయులకు, పెత్తందారులకు భూములు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. పేదల ముసుగులో గ్రామాల్లోని భూ స్వాములు, బడాబాబులు, పెత్తందారులకు ఆయా భూములను కట్టబెట్టేందుకు ప్రభుత్వం దొడ్డిదారిన మార్గాన్ని సుగమం చేస్తూ నిబంధనలు రూపొందించింది. అసైన్‌మెంట్ భూములు అనుభవిస్తున్న వ్యక్తికి ఎలాంటి కార్డు లేకపోయినప్పటికీ, భూమి లేని నిరుపేద కాకపోయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటు కంటే రెండున్నర రెట్లు భూ యజమాని చెల్లిస్తే సరిపోతుందని ఆయా జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భూ యాజమాన్యపు హక్కులు కల్పించే ముసుగులో బడాబాబులకు పాలక పక్షం పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చనున్నట్లు స్పష్టమవుతోంది. భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు దారిద్ర్యపు రేఖకు దిగువున ఉన్న వారైతే మార్కెట్ రేటు చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. వారు బిపిఎల్ పరిధిలో ఉండాల్సి ఉంటుందని, అలా కాకుండా అర్హత లేని వారైతే వారి పట్టా రద్దు చేసి, భూమి తీసుకుంటామని, అలా గాక మార్కెట్ రేటుకు రెండున్నర రెట్లు చెల్లిస్తే వారికి కూడా యాజమాన్యపు హక్కులు కల్పిస్తామంటోంది. కర్నూలు జిల్లావ్యాప్తంగా 1,62,283 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా భూ హక్కు పత్రాలను పంపిణీ చేసేందుకు లబ్ధిదారులను గుర్తించారు. 13,589 ఎకరాలు మాత్రమే అసలైన లబ్ధిదారుల చేతిలో ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన భూమి ఏమైందనేది తేలడం లేదు. భూమి లేని పేదలు వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అసైన్‌మెంట్ కమిటీల ద్వారా భూ పంపిణీ జరిగింది. భూముల పంపిణీ జరిగి 20 సంవత్సరాలు దాటిన నిజమైన లబ్ధిదారులకు భూ యాజమాన్యపు హక్కులు కల్పించడం ద్వారా పేదలకు ఆయా భూములపై (ఫ్రీ హోల్డ్ రైట్స్ ఆర్ అసైన్‌మెంట్ ల్యాండ్స్) దక్కనున్నాయి. ఆయా భూములను వారి అవసరాలకు ఎప్పుడైనా అమ్ముకునే హక్కు (బదలాయింపు) చేసుకునే అవకాశం కలుగుతుంది.

అవీ..ఇవీ...అన్నీ

ఈనెల 8న నిర్వహించే అంగన్వాడీల సమ్మెను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించారు. సెన్సార్ సిసి కెమెరాల ద్వారా జరిమానాల విధింపును ఆపాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవాణా శాఖ అధికారులకు విన్నవించారు. గోనెగండ్లలో రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలను నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాలు చేపట్టారు. టిడిపి మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. వైసిపి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. పలు ప్రాంతాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.

నేడు దక్షిణాది రాష్ట్రాల కరాటే పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎబి కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం 3న దక్షిణాది రాష్ట్రాల కరాటే టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధినేత ఫయాజ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు 650 మంది క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 10:00 గంటలకు చెక్‌పోస్ట్ సమీపంలోని దేవి ఫంక్షన్ హాలులో టోర్నమెంట్‌ను నగర మేయర్ బివై. రామయ్య, కమిషనర్ ఏ.భార్గవ్ తేజ ప్రారంభిస్తారని తెలిపారు. అత్యధికంగా పతకాలు సాధించిన రాష్ట్రానికి మేయర్ కప్ అందజేస్తామని వెల్లడించారు.

హంద్రీనీవా నుండి తుగ్గలి చెరువుకు నీరు

ప్రజాశక్తి-తుగ్గలి

మండల కేంద్రమైన తుగ్గలి చెరువుకు శనివారం సాయంత్రం హంద్రీనీవా నుండి నీటిని వదలడంతో క్రమక్రమంగా చెరువు లోకి నీరు తరలి వస్తున్నాయి. చెరువులోకి నీటిని వచ్చే ప్రదేశాన్ని వైసిపి సేవావింగ్ జిల్లా కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తుగ్గలి మండలంలోని ఉన్న చెరువులన్నీటికి నీటిని నింపుతానని గతంలో బటన్ నొక్కారన్నారు. దాని ఫలితంగా మండల కేంద్రమైన తుగ్గలి చెరువుకు హంద్రీనీవా నుండి క్రమక్రమంగా చెరువులోకి నీరు చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి పత్తికొండ నియోజకవర్గం లోని చెరువులన్నిటికీ నీటిని నింపడానికి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ప్రతి చెరువుకు నీటిని తరలించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నీటి ద్వారా తాగుకు సాగుకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. వైసిపి నాయకుడు గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

'మోడీ,జగన్‌ను ఇంటికి పంపాలి'

డిసిసి అధ్యక్షుడు బాబురావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కేంద్రంలోని నరేంద్ర మోడీని, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపాలని డిసిసి అధ్యక్షుడు కే బాబురావు ప్రజలను కోరారు. శనివారం కర్నూలు డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు అక్కడ బిఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికే విధంగా ఉన్నాయన్నారు. అందుకే బిజెపి, వైసిపి ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. సమావేశంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, పిసిసి అధికార ప్రతినిధి ఎ. కరుణాకర్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు కె.లక్ష్మీనారాయణ రెడ్డి, దామోదరం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బయటపడుతున్న దొంగఓట్లు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో వైఎస్. జగన్మోహన్‌రెడ్డి తన ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత తీవ్రంగా ఉన్నట్లు గమనించి, తిరిగి రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో ప్రతి అవెంబ్లీ నియోజకవర్గంలో వేలాదిగా దొంగ ఓట్లను తన పార్టీ ప్రజాప్రతినిధులతో, వైసిపి క్యాడర్, వాలంటీర్లతో నమోదు చేయించారని టిడిపి మద్దతు దారుల ఓట్లను జాబితాలో లేకుండా జాగ్రత్తలు పడుతున్నారని టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు ఆరోపించారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి మీ ఓటు ఓటర్ల జాబితాలో ఉన్నది, లేనిది పరిశీలించుకోవాలని సూచించారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో బిటి నాయుడు పత్రికల వారితో మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో ఓటర్ల జాబితాలోని అక్రమాలపై టిడిపి ఇన్చార్జీలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌కు ఒక వినతి పత్రం సమర్పించామన్నారను. ప్రస్తుతం భారత ఎన్నికల కమిషన్ కూడా ఓటర్ల జాబితాలో ఉన్న అవకతవకలపై ఎన్నికల కమిషన్ వారికి విన్నవించుకునేందుకు రేపటి వరకు డిశంబర్ 3వ తేదీ వరకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునే వారు కానీ, చిరునామాను మార్పు చేయించుకోవడం గానీ, మృతిచెందిన వారి ఓట్లను తొలగించేందుకు అవకాశముంది కనుక ప్రతి ఓటర్ మహాశయుడు కూడా మీ ఓటు ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచిస్తున్నానన్నారు. ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు కూడా మీ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకొని ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అప్రమత్తంగా ఓటును కాపాడుకునే ప్రయత్నం చేయాలని సూచించారు.

ఓటరు సవరణ నిబంధనలు సరళతరం చేయాలి : పిపిఎస్‌ఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బాడిగ ఇళ్లలో ఉన్నవారు ఇండ్లు మారినప్పుడు సదర్ ఇంటి నెంబర్ పై ఓట్లు మార్పు చేసుకోవాలంటే చెప్పులు అరిగిపోయేలా తిరగాల్సి వస్తుందని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరిగినేని పుల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు కౌన్సిలర్‌గా, రెండుసార్లు కార్పొరేటర్ గా ఉండి కూడా మా కుటుంబం ఓట్లు ప్రస్తుత ఇంటి పైకి మార్చుకునేందుకు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. శనివారం ఉదయం ఎన్నికల సమయంలో బూతులు ఏర్పాటు చేసే కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ కార్యాలయం దగ్గరికి వెళ్లారు. ఓటర్ల మార్పులు చేర్పుల గురించి బ్యానర్ కనిపించిందని, బిఎల్‌ఒలో మాత్రం పక్కన ఆఫీస్ మెట్ల పైన కూర్చొని ప్రజల వివరాలు సేకరిస్తున్నారన్నారు. నాతోపాటు మరికొందరు వృద్ధులు రోడ్డుపై నిలబడి మెట్లపై కూర్చున్న బిఎల్‌ఒలకు ఓటర్ల మార్పులు చేర్పుల గురించి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బూతు లెవల్ అధికారులు మెట్ల పైన వృద్ధుల రోడ్ల పైన ఇదేనా పౌరులకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం అని ప్రశ్నించారు. పరిస్థితుల ప్రభావం వల్ల ఇల్లు మారామని, ప్రస్తుత అడ్రస్ కు మా కుటుంబం ఓట్లు మార్పు చేయండని, అడిగామన్నారను. అలా వీలు కాదు. ప్రస్తుత ఇంటి నెంబర్ పై మార్పు చేయాలంటే కుటుంబ సభ్యులందరు ప్రస్తుత ఇంటి నెంబర్ పేరుతో ఆధార్ కార్డులు మార్పు చేసుకొని వస్తే ఆ ఇంటిపై తమ ఓటర్లు ఓట్లు మార్పు చేస్తామని మన్నారు. మరణించిన మా అమ్మ పేరు ఓటర్ లిస్టులో తొలగించేందుకు నాతో సంతకం తీసుకొని మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరారు. మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చేది ప్రభుత్వమే, ప్రభుత్వ అధికారులు ప్రజలను అడిగితే ఏలా? అని ప్రశ్నించారు. ప్రజలు తమ ఓట్లు మార్పులు చేర్పులు చేసుకునేందుకు నిబంధనలను సులభతరం చేయాలన్నారు.

టిహెచ్‌ఆర్‌ను పకడ్బందీగా అమలు చేయండి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : టేక్ హోమ్‌రేషన్ (టి హెచ్ ఆర్) విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జానకి, సివిల్ సప్లయి ఎండి వీర పాండ్యన్ సివిల్ సప్లయ్ డైరెక్టర్ విజయ సునీతతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుంచి డిఆర్ఒ కె.మధుసూదన్ రావు, సివిల్ సప్లయ్ జిల్లా అధికారి ఎన్‌ఎల్‌ఎస్ ఆచార్యులు, జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ సాధికారత అధికారి పి.వెంకటలక్షుమ్మ, వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ జిల్లాలో ఐసిడిఎస్ పరిధిలో తొమ్మిది ప్రాజెక్టులు, 1886 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇంటికి రేషన్ సరఫరా (టిహెచ్‌ఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతినెలా రెండు, నాలుగవ శుక్రవారాల్లో దీన్ని అమలు చేయాలని ఆదేశించారన్నారు. ఎంఎల్‌ఎస్ పాయింట్లు నుంచి చివరి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వరకు ఉన్న స్టాకు వివరాలను రిజిస్టర్లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలన్నారు. పంపిణీ విధానాన్ని పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లాలోని పలుచోట్ల నుంచి ఐసిడిఎస్ అధికారులు సివిల్ సప్లయ్ అధికారులు హాజరయ్యారన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : గౌరుచరిత

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

టిడిపి తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని ఆ పార్టీ పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 32వ వార్డులో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గంగావతి నగర్, ముజఫర్ నగర్‌లలో "బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో సమస్యలు తెలుసుకుంటూ, టిడిపి నాయకులు జనసేన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు అవగాహన మరియు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గంగావతి నగర్ కాలనీ కి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త మారెన్న సతీమణి ఈరమ్మ అనారోగ్యంతో బాధపడుతున్ననందున గౌరు చరిత రెడ్డి ఆర్థిక సహాయం అందించారు.జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మారందొడ్డిలో రోడ్లపై పారుతున్న మురుగు నీరు

చెత్తచెదారం నిండి కనుమరుగయిన కాల్వలు-కానరాని అధికారుల చర్యలు

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని మారందొడ్డిలో బిసి కాలనీలో మురుగు నీరు సిసి రోడ్లపైనే ప్రవహిస్తున్నది. స్వచ్ఛ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వక పోగా, బకాయిలు చెల్లించక పోగా అడపాదడప పనులు చేస్తున్నప్పటికి మురుగు సమస్యలు తాండవిస్తూనే ఉన్నాయి. నెలల తరబడి కాల్వలలో చెత్త చెదారం లాంటివి ఎత్తి వేయక పోవడం ఫలితాంగా అవీ ఆనవాలు కానరాక కనుమరుగయ్యాయి. ఇళ్ల నుండి వచ్చే మురుగు నీరు నేరుగా సిసిరోడ్లపై పారుట వలన ఎక్కువ కాలం నిలిచి ఉన్న చోట దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి చేరి ప్రజలను అతులాకుతలం చేస్తున్నాయి. పందులు సంచరిస్తూ, మురుగులో పొర్లుతూ దొర్లుతూ దారుల్లో ప్రజలను బేంబేలెత్తిస్తున్నాయి. విద్యార్థులు, బాలలు అటుగా బడికి వెళ్లాలంటే, ప్రజలు ఇళ్ల నుండి బయటకు వెళ్లి పనులు చేసుకొని ఇళ్లకు చేరుకోవాలంటే అవస్థలుపడుతున్నారు. అధికారులు తెలిసి కూడా చర్యలు చేపట్టినట్లు కానరావడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.

మధ్యాహ్న భోజనానికి రాజకీయ రంగు

- మధ్యాహ్నం 1.30 గంటలకు భోజనం
- ఆకలితో అల్లాడిన విద్యార్థులు

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి రాజకీయ రంగు పులుముకుంది. విద్యార్థులు ఆకలితో అల్లాడుతున్నారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 447 మంది విద్యార్థులు, మండల జిల్లా పరిషత్ ఆదర్శ ఉన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థులు చదుకుంటున్నారు. వీరికి రోజూ మధ్యాహ్న భోజనం చేసి వడ్డించాలి. రాజకీయాలు మలుపు తిరగడం వల్ల విద్యార్థులకు ఆకలి కేకలు మొదలయ్యాయి. గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడు వైసిపికి రాజీనామా చేయడంతో వారి అనుచరులు చేస్తున్న వంట ఏజెన్సీని మార్చి, కొత్త ఏజెన్సీకి ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయి. పాత వారిని తొలగించి కొత్త వారిని ఏర్పాటు చేయాలని సూచించారు. పాత ఏజెన్సీ వారు వంట చేయకపోవడం, కొత్త ఏజెన్సీ రాకపోవడంతో వంట చేసే వారు లేక భోజనం లేక విద్యార్థులు ఆకలితో కొంత సేపు బాధ పడాల్సి వచ్చింది. విద్యార్థుల ఆకలి గురించి ఉపాధ్యాయులు మండల విద్యాధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పిల్లలు తినే భోజన వడ్డనలో కూడా రాజకీయ నాయకుల ప్రమేయం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు స్పందించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని కోరుతున్నారు.

భోజనం వడ్డిస్తున్న ప్రయివేట్ వ్యక్తులు

ప్రత్యేక ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోండి : జడ్‌పి సిఇఒ

ఫోటో:- మాట్లాడుతున్న జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల

కలెక్టర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పి సిఇఒ, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ అధికారి నాసర రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వెముగోడు, పుట్టపాశం, కైరవాడిలోని పోలింగ్ కేంద్రాలను గోనెగండ్ల తహశీల్దార్ వేణుగోపాల్, ఎమ్మిగనూరు డిప్యూటీ తహశీల్దార్ గురురాజరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లోనూ నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదులో సంబంధిత బిఎల్ఒలు అందుబాటులో ఉండాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. కార్డులో మార్పులు, చేర్పులు చేసుకోవాలనుకునే వారు సంబంధిత సిబ్బందికి ఫారం-6 అందజేయాలని సూచించారు. ఓటర్లుగా ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు ఉందో లేదో సరి చూసుకోవాలని తెలిపారు.

అధికారమే లక్ష్యంగా పని చేయాలి : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

రంగన్నతో మాట్లాడుతున్న కృష్ణమ్మ

ప్రతి కార్యకర్త టిడిపిని అధికారంలోకి తెచ్చి చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిని చేసేందుకు అహర్నిశలు శ్రమించాలని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ కోరారు. శనివారం ఆదోని కాపు సంఘం సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రంగన్నను ఎంఐజిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. ఆదోని నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుర వేయాలని, టిడిపిలో చురుకైన కార్యకర్తగా పని చేయాలని రంగన్నను కోరారు. నాయకులు మురళీ, వడ్డేమాన్ గోపాల్, ఆదోని పట్టణ ముస్లిం నాయకులు సాధిక్ వలీ, బాబురావు, వీరేష్ ఉన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి : వైసిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసం కృషి చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉంటూ ఆదరించాలని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక 20వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే కరపత్రాలను పంపిణీ చేశారు. నవరత్నాల ద్వారా పేదల అభివృద్ధికి పాటుపడుతున్న జగన్‌కు అండగా ఉండాలని కోరారు. టౌన్ బ్యాంకు ఛైర్మన్ కొమ్ము రాజశేఖర్, వైసిపి నాయకులు కదిరికోట సునీల్ కుమార్, ఉప్పర బంగి శ్రీరాములు, శివ ప్రసాద్, డీలర్ మధు, వడ్డే రంగన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

- యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్

ప్రజాశక్తి - ఆస్పరి

బాబు, రంగన్న

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్ కోరారు. శనివారం ఆస్పరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు బాబు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల అధికారి జిల్లా కార్యదర్శి నరసింహులు ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా ప్రతాప్ రెడ్డి, రంగప్ప, గౌరవాధ్యక్షులుగా కాషయ్య, అధ్యక్షులుగా, రంగన్న, ప్రధాన కార్యదర్శిగా బాబు, సహాధ్యక్షులుగా కళావతి, వెంకన్న, ఆర్థిక కార్యదర్శిగా ఖలీల్, జిల్లా కౌన్సిలర్లు కృష్ణవేణి, రవీంద్ర నాయక్, అనిల్, ఆడిటర్ ఆదెప్ప, సిపిఎస్ కన్వీనర్‌గా మోదీన్ బాషను ఎన్నుకున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సబ్ కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా ఈనెల 2, 3న నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్‌ను సబ్ కలెక్టర్ అభిషేక్ కుమారు పరిశీలించారు. నియోజకవర్గంలోని 256 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా శనివారం మండలంలోని పెద్దతుంబలం గ్రామంలో నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, పరిషత్ పాఠశాలలో పరిశీలించారు. నూతన ఓటరు నమోదు, ఫొటో సిమ్లారీ ఎంట్రీస్, డెమో గ్రాఫికల్లీ ఎంట్రీస్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఎల్‌పిఒ కార్యాలయ పరిపాలన అధికారి వీరభద్రప్ప, సీనియర్ సహాయకులు ఖాసీం పాల్గొన్నారు.

'బిఎల్‌ఒలు అందుబాటులో ఉండాలి'

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని ఆయా గ్రామాల్లో బిఎల్‌ఒలు ప్రజలకు అందుబాటులో ఉండి ఓటరు నమోదును వేగవంతం చేయాలని తహశీల్దార్ మల్లికార్జున స్వామి తెలిపారు. శనివారం ఓటరు స్పెషల్ క్యాంపెయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం ఈనెల 3 చివరి రోజని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో, లేదోనని చూసుకోవాలని చెప్పారు. డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకతాయిల అలజడి

ప్రజాశక్తి - హోళగుంద

బీరువాను తెరిచిన ఆకతాయిలు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని ఆకతాయిలు అలజడి సృష్టించారు. టివి పగులగొట్టి, పేపర్లు, రికార్డులు చెల్లాచెదురు చేసి అలజడి సృష్టించారు. ఇనుప జాలి ద్వారా రికార్డు రూములోకి చొరబడినట్లు ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ ఉన్నా, గేట్లు కూడా రాత్రి 7 గంటలకు తాళాలు వేసినా ఇలాంటి సంఘటనలు జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. పాఠశాల ఏర్పడినప్పటి నుంచి ఇలాంటి సంఘటనలు జరగలేదు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

సాగునీరివ్వాలని రైతుల నిరసన

- పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన

ప్రజాశక్తి - ఆదోని

ఎల్ఎల్‌సిలో నీటి ప్రవాహం తగ్గడం వల్ల నీరందక చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి, ఎల్ఎల్‌సి నీటి వాటా పరిరక్షణ సమితి సభ్యులు సాయిబాబు తెలిపారు. శనివారం ఆదోనిలోని ఎల్ఎల్‌సి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శైలేశ్వర్ రెడ్డికి కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. అంతకు ముందు కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడారు. ఎల్ఎల్‌సి నీటి ఆధారంగా సాగు చేసిన మిరప పంట నీరు లేక ఎండిపోతోందని, ఎల్ఎల్‌సి కింద సాగు నీరందించి పంటలను కాపాడాలని కోరారు. ఎల్ఎల్‌సి ఆధారంగా రబీలో సుమారు 30 వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారని తెలిపారు. సాగునీరు నిలిపేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కనీసం రెండు తడులు నీరు పెట్టుకుంటే పెట్టిన పెట్టుబడి వస్తుందని, సాగునీరు అందించాలని కోరారు. రైతులు రామచంద్ర, నబీసా, దస్తగిరి, కిష్టప్ప, రామకృష్ణ, ఈరన్న, లింగన్న, రమేష్, వీరేష్, మూకప్ప, బాష, సుభాన్, అయ్యన్న ఉన్నారు.

తాగేందుకు మాత్రమే నీరు...

ఎల్ఎల్‌సిలో ప్రస్తుతం ప్రవహిస్తున్న నీటిని కేవలం తాగేందుకే వినియోగించాలని, పంట పొలాలకు ఇవ్వడం కష్టం అవుతుందని ఎల్ఎల్‌సి ఇఇ శైలేశ్వర్ రెడ్డి తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 55/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
G.MURALIDHAR & Others
1. G.Muralidhar, S/o. G.Babu Hindu aged about 35 years. House Police Constable-2459, Pamulapadu. H.No: 11-27, Kyathur (v) Undavelli (m) Jogulamba Gadwal(Dt).
2. R.Chalamaiah S/o. R.Galaiah Hindu aged about 32 years. Poice Constabale -3219, Kurnool 3towon. H.No: 76-119/D5-33, Mahaveer Nagar Colony, Kurnool (Dt).
3. R.Shaikshavali, S/o. R.Eman Saheb Hindu aged about 35 Police Constable.-2308A, athmakur. H.No.18/67, SC Colony, Ieeja, Alampur, Jogulamba Gadwal, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 3
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 136/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
1. S.ABDUL GAFFOR & Others
2. S.ABDUL GAFFOR S/o.S.Khasim Saheb .Muslim aged about 47 years. L.I.C. Agent In Yemmiganur. H.No: 41/206-b1, Kothapeta, Opp Srilaksmi Junior College, Kurnool(Dt).
3. P.Dada Saheb S/o. P.Nabi Saheb Hindu aged about 46 years. S.G.Teacher In Vemugodu (V) Gonegandla(m) Kurnool(dt). H.No: 2/237, Shivaleyam Street, Gonegandla, Kurnool.
4. G.Ranjaneyulu, S/o. G.Mallaiah Hindu aged about 45 Years. Sr Asst At Gonegandla H.No.1-13, Golla Street, Gonegandla, Kurnool(Dt).
5. K.Khaja Hussain S/o K.Allabakash, Hindu aged about 57 years. L.I.C. Agent. In Kurnool H.No: 5-179, Uppara Street, Gonegandla, Kurnool(D.t).
... OPPONENTS

NOTICE TO OPPONENTS No. 1 TO 5
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 131/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
A.P.JAGAN MOHAN REDDY & Others
1. A.P.Jagan Mohan Reddy S/o.A.P.Pedda Obul Reddy .Hindu aged about 49 years. Business . H.No: 301,3rd Fllor Aiswarya Apartment, Nehru Nagar, Kurnool (Dt).
2. M.Yesuratnam, S/o M. Samuel Hindu aged about 59 years. Asst Manager In Andhra Pragathi Gramina Bank, Kadapa. H.No: 5/207, old Low College, Good Ravindra Nagar, Kadapa (Dt).
3. E.Chandra Shekar S/o. E.Chinna Sunkanna. Hindu aged about 56 Years. Senior Asst In Irrigation Circle, Kurnool. H.No. 43/2/23A, N.R.Peta, Kurnool(Dt).
4. R.Venkata Ramana S/o R.Krishnaiah , Hindu aged about 55 years. Senior Asst In R&B, Build & Admin Department. H.No: 50/382, b/c-18, B.Comp, Near Vignanmandir, kurnool (D.t).
5. Y.Venu S/o Y.Sankaranna , Hindu aged about 46 years. Lab Technician Gr-2. H.No: 77-124-10-50, Shivappa Nagar, Kalluru Estatae, Kurnool (D.t).

NOTICE TO OPPONENTS No. 1 TO 5
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 145/2021.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
B. GRECEMMA & Others
1. B.Gracemma, W/D/o. G.D.Prasad Babu. Hindu aged about 59 years. Head Nurse Govt.General Hospital, Kurnool. H.No:78-4-16-61-3-2, Near Krishna Nagar, Kurnool. (Dt).
2. C.Sree Gowri, W/o. B.Benhar, Hindu aged about 56 years.Head Nurse Govt.General Hospital, Kurnool. H.NO: 87-1098-D/A, Ganesh Nagar 2, Kurnool. (Dt).
3. K.Ramanamma, W/o. S.Kondal Rao, Hindu aged about 60 years. Head Nurse Govt. General Hospital, Kurnool. Plot No:102, H.NO: 51-760-A-26, Model, Apprtment Gayathri Estite, Kurnool (Dt).
NOTICE TO OPPONENTS No. 1 TO 3
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 11/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
B.RAM NAYAK & Others
1. B.Ram Nayak, S/o. B.Kotayya Nayak. Hindu aged about 27 years. H.No: 3-244, Vanala Pamulapadu, Kurnool(Dt).
2. S.Abudul Kalam S/o. S.Malik Basha, Hindu aged about 40 years. A.P.S.R.T.C, Nandhikotkur, Kurnool. H.No: 21/116/A/1, Sangaiah Peta, Nandhikotkur, Kurnool (Dt).
3. M.Kalimulla S/o. M.Hamid Miyya. Muslim aged about 42 A.P.S.R.T.C, Nandhikotkur Kurnool. H.No.8-3, Muslim Area, Prathakota, Kurnool (Dt).
4. B.Kotaiah Naik S/o B. Rama nayak, Hindu aged about 57 years. A.P.S.R.T.C, Nandhikotkur, Kurnool. H.No: 3-244, Vanala, Pamulapadu, Kurnool (D.t).
... OPPONENTS

NOTICE TO OPPONENTS No. 1 TO 4
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 15/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
K.LATHA & Others
1. K.Latha, W/o. K.Srinivas reddy. Hindu aged about 53 years. . H.No: M.I.G.377, A.P.H.B Colony, A A S College Raod, Adoni, Kurnool (Dt).
2. K.Srinivas reddy, S/o. K.Chinnappa Reddy , Hindu aged about 55 years. Jr Technical Officer Gr-3in P.R.ISub Division Adoni. H.No: M.I.G, 377, A.P.H.B Colony, A.A.S.College Road, Adoni, Kurnool (Dt).
3. K.Sridhar Murthy, S/o. K.Viswanath. Hindu aged about 54 Sr Asst In P I U Sub Division P.R Adoni . H.No.2-802, Teacher's Colony, Adoni, Kurnool(Dt).
4. M.Nagaraja Swamy S/o M.Veera bhadraiah, Hindu aged about 50 years. Sr Asst In Divisional (Works) P.R.J.Division Adoni, Kurnool. H.No: 2/245-B, R.S.A. Colony, Mandigiri, Adoni, Kurnool(D.t).
5. M.Meganatha Rreddy, S/o. M.Chandrashekar Reddy, Hindu aged about 39 years. Business. H.No:8/41, Kapa Street, Nagalapuram, Yemmiganur, Kurnool. (Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 5
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 137/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
K.BHAGYA LAKSHMI & Others
1. K.Bhagya Lakshmi W/o.K.Shivaiah (Late).Hindu aged about 52 years. Cloth Shop . H.No: 1-2510-30-4, Miltry Colony, Yemmiganur, Kurnool. (Dt)
2. B.Mansoor, S/o. B.Bade Saheb Muslim aged about 49 years. Vocational Training Instructor, Z.P.H.S in Gonegandla H.No: 18/482-1Court Road Yemmiganur Kurnool (dt)
3. M.Surendra Babu, S/o. M.Thippanna. Hindu aged about 45 Years. Jr Asst At Z.P.H.S,In Gonegandla. H.No.18-210-6-12, Near M R O Office, Kodumuru. Kurnool(Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 3
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 56/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
S.Prameela & Others
1. S.Prameela, W/o.S.Kumar. Hindu aged about 28 years. Asha Worker at Kodumur. H.No:3-86, Gorentla(V), Kodumur(m), Kurnool(dt).
2. Y.Chinna Madhu, S/o.Y.Madanna. Hindu aged about 37 years. Traffic police constable, Kurnool. H.No:3-139A, Gorentla(V), Kodumur(m), Kurnool(dt).
3. B.Venkateshwarlu, S/o.B.Yella Ramudu. Hindu aged about 39 years. Points man-B, Bogolu. H.No:14-236, IG Nagar, Veldurthy, Kurnool(dt).
4. S.Kumar, S/o.S.Madanna. Hindu aged about 39 years. H.no:3-86, Gorantla(V), Kodumur(m), Kurnool(dt).
5. N.Yella Krishna, S/o. N.Venkateswarlu. Hindu aged about 30 years. Kapil Chits (hyd) pvt Ltd, ABM Dhone Branch. H.No:7-40, Kolambavi Street, Veldurthy, Kurnool(dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 15/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
K.LATHA & Others
1. K.Latha, W/o. K.Srinivas reddy. Hindu aged about 53 years. . H.No: M.I.G.377, A.P.H.B Colony, A A S College Raod, Adoni, Kurnool (Dt).
2. K.Srinivas reddy, S/o. K.Chinnappa Reddy , Hindu aged about 55 years. Jr Technical Officer Gr-3in P.R.ISub Division Adoni. H.No: M.I.G, 377, A.P.H.B Colony, A.A.S.College Road, Adoni, Kurnool (Dt).
3. K.Sridhar Murthy, S/o. K.Viswanath. Hindu aged about 54 Sr Asst In P I U Sub Division P.R Adoni . H.No.2-802, Teacher's Colony, Adoni, Kurnool(Dt).
4. M.Nagaraja Swamy S/o M.Veera bhadraiah, Hindu aged about 50 years. Sr Asst In Divisional (Works) P.R.J.Division Adoni, Kurnool. H.No: 2/245-B, R.S.A. Colony, Mandigiri, Adoni, Kurnool(D.t).
5. M.Meganatha Rreddy, S/o. M.Chandrashekar Reddy, Hindu aged about 39 years. Business. H.No:8/41, Kapa Street, Nagalapuram, Yemmiganur, Kurnool. (Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 5
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION
No. 06/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
AND
M. RAMESH & Others
1. M.Ramesh, S/o. M.Y.Somappa. Hindu aged about 46 years. School Asst Z.P.H.School, Pulakurty (v) Kodumuru, Kurnool . H.No: 5-201, Maruthi Nagar, Gudur, Kurnool(Dt).
2. A. Madhumohan, S/o. A.Krishna Murthy, Hindu aged about 34 years. H.No: 5/202, Muruthi Nagar, Gudur (m) Kurnool (Dt).
3. R.Kesanna, S/o. R.Chinna Thimmanna. Hindu aged about 54 S.G.T,Mandal Paristhad Gudur (m)Kurnool. H.No.3/37, Gudipadu (v) Gudur, Kurnool(Dt).
4. J.Venu Gopal, S/o. J.Venkateswarlu. Hindu aged about 41 Lecture Administrative Office Govt Polytechnic For Minaties kurnool. H.No.3/49, Near B.S.N.L Office, Gudur (m) Kurnool(Dt).
5. S.Abdul Fayazulla, S/o. S.Raja Mahammad. Muslim aged about 47 S.G.T.Mandal Parishad, Gudur(m) Kurnool. H.No.10-70, Babu Gounda Street, Near Masum Basha Darga, Kurnool(Dt)
6. B.Radhika, S/o. M.Ramesh .Hindu aged about 40 Business. H.No.5-201, Maruthi Nagar Gudur (m) Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 6
Where asthe Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 64/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
B. SOWMYA LATHA & Others
1. B.Sowmya Latha, D/o.B.Ratnamma Hindu aged about 37 years.Jail Warden, Training H.No: 70, Maruthi Nivas, B.Thandrapadu, Kurnool(Dt).
2. M.Goutham Ambedkar S/o. M.Rama Murthi Hindu aged about 30 years. Jr Auditor In District Audit Office Department. H.No: 87/1108-3, C.Block, Mothar Land, Soma Setty Nagar, Kurnool(Dt).
3. T.Sridevi, S/o. T.Shivanna Hindu aged about 37 S.G.Teacher In School Education Department. H.No 5-43, Nannur, Kurnool (Dt).
4. C.Sunil Gavaskar, S/o. G.Subbarayudu Hindu aged about 34 Years Business. H.No.4B/ 247,B.Comp,Near Vignamandir Kurnool(Dt).
5. B.Ratnamma, W/o. B.Sudhakar Hindu aged about 54 Years Deputy Excutive Engineer. H.No.70, Maruthi Nivas, B.Thandrapadu, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 73/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
H.RAGAVENDRA & Others
1. H.Ragavendra, S/o. H.Basappa. Hindu aged about 32 years. Track Man M.S.C.Railway H.No:1/50, Huvvanur, Adoni, Kurnool,(Dt).
2. B.Chinna raju, S/o. B.Bathukanna Hindu aged about 30 years.Post Man In Head Post Office, Adoni. H.NO: 4/18, Peddanatur, Kurnool (Dt).
3. B.Sateesh S/o. B.Ranga Swamy Hindu aged about 30 years. G.D.S,Mail, Corier At Head Post Office, Adoni. H.NO: 21/229/1, Near Desai Hospaital, Adoni, Kurnool(Dt).
4. B.Bangaraiah S/o. B.Basanna Hindu aged about 38 years. Track Man, M.S.C.Railway, Guntakal. H.NO : 2/51, Guntakal, Adoni, Kurnool. (Dt).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 4
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 62/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
B.RATNAMMA & Others
1. B.Ratnamma W/o. B.Sudhakar, Hindu aged about 54 years. Office Subordinet R/W/S Subdivision Kurnool. H.No: 87-1373, Judicial Employees Colony, Near Vartha Office, Kurnool (Dt).
2. M.Goutham Ambedkar S/o. M.Ramamurthy Hindu aged about 30 years. Junior Additor, State Audit, Kurnool. H.No : 87/1108-3, G.Blocek, Somisetty Nagar, Sri Sai Vibav Nagar, Kurnool (Dt).
3. A.Venkata Lakshmamma D/o. Kondaiah Hindu aged about 60 years. Cook Social Welfare Department, H.No: 10/46, Patha Petta, Patthikonda, Kurnool. Geetha Nagar Ballary(Dt).
4. N. Narasimhulu S/o. N.Thayappa Hindu aged about 61 years. Cook Social Welfare Department. Govt Boyes Hostal. H.No: 3-61, Near Thasildhar Office, Aspari (m) Kurnool (Dt).
5. C. Sunil Gavaskar S/o. C.Subbarayudu Hindu aged about 34 years. Business H.No: B/B 247, Near Vignan Mandir, Kurnool. Near Thasildhar Office, Aspari (m) Kurnool (Dt).
6. M.Jagan Mohan S/o.M. Daniel Hindu aged about 36 years. Junior Asst Dee R/ W/S Sub Division Dhone. H.No: 76-111-46-4-1-C, Geetha Nagar, Ballary (Dt).
7. B.Sowmya Latha D/o .B.Ratnamma Hindu aged about 37 years. Govt Home Department, District Jail Ongole. H.No: 70, Maruthi Nivas, B.Thandrapadu, Kurnool.

NOTICE TO OPPONENTS No. 1 TO 7
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 129/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
K. RAGHAVENDRA & Others
1. K. Raghavendra S/o K. Sathish Babu. Hindu aged about years. H.No: 51/9525/A, Revenue colony, Near New Bustand, Kurnool.
2. K. Uday Kumar S/o K. Sathish Babu , Hindu aged about years. H.No: 51/9525/A, Revenue colony, Near New Bustand, Kurnool.
3. K. Sathish Babu S/o. K. Narasimhulu Hindu aged about years. H.No: 51/9525/A, Revenue colony, Near New Bustand, Kurnool.
4. R. Prashanth S/o R. Seshulu, Kapil Chit Funds, Plot No : 205, 2nd Floor, P.V. Complex, Beside Nalanda College, Gayatri Estate, Kurnool.
5. G. Dhanunjaiah Goud S/o G. Yadagiri Godu. Kapil Chit Funds, Plot No : 205, 2nd Floor , P.V. Complex, Beside Nalanda College, Gayatri Estate, Kurnool.

NOTICE TO OPPONENTS No. 1 TO 5
Where as the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 13-12-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 130/2022.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
S. RAMA VIJAY REDDY & Others
1. S.Rama Vijaya Reddy S/o.S. Rama Subba Reddy .Hindu aged about 55 years.Primary Health Center Orvakal. H.No: 28/760-87, N.G.O. Colony, Orvakal, Kurnool (Dt).
2. T.Jagadheswarappa S/o. T.Mallaiah Hindu aged about 55 years. Primary Health Center Gajulapalli Kurnool H.No: Flat no 8, Ponnapuram, Bypass Road, Nandyal, Kurnool (dt).
3. L.Venkata Ramana S/o. L.Chenchaiah Hindu aged about 55 Years. Multy Health Supervisor H.No. 29-151-D9, Tekke Opp Nagulakatta, Nandyal, Kurnool(Dt).
4. B.Chinna Hissain Reddy S/o Nadipi Bandaru , Hindu aged about 57 years. Multy Health Supervisor H.No: 4-15, Rudravaram, Kottur, Kurnool (D.t).
... OPPONENTS
NOTICE TO OPPONENTS No. 1 TO 4
WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **13-12-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- 8 నుండి సమ్మెలోకి అంగన్‌వాడీలు : సిఐటియు
- అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 8న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతివ్వాలని కోరుతూ శనివారం నంద్యాలలోని ఎమ్మెల్యే నివాసంలో సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం చేయాలని ఈ నెల 8వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు వారు తెలిపారు. గర్భవతులు, బాలింతలు, సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతున్నా వేతనాలు మాత్రం పెరగలేదని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని చెప్పారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణా కంటే రూ.1000 ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నెరవేర్చలేదన్నారు. 2022లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చినా అమలు చెయ్యటం లేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రమణమ్మ, అంగన్ వాడీ కార్యకర్తలు యశోద, రేవతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులు

నంద్యాల పట్టణంలో 10 వేల దొంగ ఓట్లు

- తొలగించాలని కలెక్టర్‌కు టిడిపి నేతలు ఫిర్యాదు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో భారీగా దొంగ ఓట్లు నమోదు అయ్యాయని, జిల్లా కేంద్రంలోనే దాదాపు 10 వేల దొంగ ఓట్లు ఉన్నాయని టిడిపి నేతలు పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చలవిడిగా దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని, ఓటర్ లిస్టులో ఉన్న దొంగ ఓట్లను తొలగించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌ను టిడిపి ప్రతినిధి బృందం శనివారం కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాజీ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్, వైఎస్ ఆర్ నగర్, రైతు నగరం, సాధిక్ నగర్ తదితర ప్రాంతాల్లో దాదాపు 10 వేలకు పైగా దొంగ ఓట్లు నమోదు చేశారని, వాటన్నిటిని తొలగించాలని కోరారు. వైసిపి నాయకులు విచ్చలవిడిగా దొంగ ఓట్లు చేర్పించి దొడ్డి దారిన మరోసారి అధికారం చేపట్టాలని చూస్తున్నారని విమర్శించారు. దొంగ ఓట్లు ఉంటే ఫారం-7లో దరఖాస్తు చేస్తే తొలిగిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఫాం-7లో అవకతవకలు జరిగాయని, చనిపోయిన వారిని బతికున్నట్లు, బతికిన వారిని చనిపోయినట్లు చూపిస్తూ వైసిపికి అనుకూలంగా ఓట్లు చేర్పించుకుంటున్నారని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. బనగానపల్లెలో దొంగ ఓట్లు చేపించినట్లు నిర్ధారణ జరిగి ఎఫ్ఐఆర్ నమోదయినా నేటికీ వారిపై చర్యలు తీసుకోలేదని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి, ప్రముఖ న్యాయవాది, సీనియర్ నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మైనార్టీ నాయకులు వహీద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్, మల్లెల రాజశేఖర్ గౌడ్ తదితరులు

పెద్దలకు కట్టబెట్టేందుకే...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ ముసుగులో ప్రభుత్వం తమ అనుయాయులకు, పెత్తందార్లకు భూములు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. పేదల ముసుగులో గ్రామాల్లోని భూస్వాములు, బడాబాబులు, పెత్తందార్లకు ఆయా భూములను కట్టబెట్టేందుకు ప్రభుత్వం దొడ్డిదారిన మార్గాన్ని సుగమం చేస్తూ నిబంధనలు రూపొందించింది. అసైన్‌మెంట్ భూములు అనుభవిస్తున్న వ్యక్తికి ఎలాంటి కార్డు లేకపోయినప్పటికీ, భూమిలేని నిరుపేద కాకపోయినా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటు కంటే రెండున్నర రెట్లు భూ యజమాని చెల్లిస్తే సరిపోతుందని ఆయా జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో భూ యాజమాన్యపు హక్కులు కల్పించే ముసుగులో బడాబాబులకు పాలకపక్షం పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చనున్నట్లు స్పష్టమవుతోంది. భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు దారిద్ర్యపు రేఖకు దిగువున ఉన్న వారైతే మార్కెట్ రేటు చెల్లిస్తే సరిపోతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. అయితే వారు బిపిఎల్ పరిధిలో ఉండాల్సి ఉంటుందని, అలా కాకుండా అర్హత లేని వారైతే వారి పట్టా రద్దు చేసి, భూమి తీసుకుంటామని, అలా గాక మార్కెట్ రేటుకు రెండున్నర రెట్లు చెల్లిస్తే వారికి కూడా యాజమాన్యపు హక్కులు కల్పిస్తామంటోంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 1,25,099 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా భూ హక్కు పత్రాలను పంపిణీ చేసేందుకు లబ్ధిదారులను గుర్తించారు. 31,970 ఎకరాలు మాత్రమే అసలైన లబ్ధిదారుల చేతిలో ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన భూమి ఏమైందనేది తేలడం లేదు. భూమి లేని పేదలు వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అసైన్‌మెంట్ కమిటీల ద్వారా భూ పంపిణీ జరిగింది. భూముల పంపిణీ జరిగి 20 సంవత్సరాలు దాటినా నిజమైన లబ్ధిదారులకు భూ యాజమాన్యపు హక్కులు కల్పించడం ద్వారా పేదలకు ఆయా భూములపై (ఫ్రీ హోల్డ్ రైట్స్ ఆర్ అసైన్‌మెంట్ ల్యాండ్స్) దక్కనున్నాయి. ఆయా భూములను వారి అవసరాలకు ఎప్పుడైనా అమ్ముకునే హక్కు (బదలాయింపు) చేసుకునే అవకాశం కలుగుతుంది.

అవీ.. ఇవీ... అన్నీ

ఈ నెల 8న నిర్వహించే అంగన్వాడీల సమ్మెను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించారు. గడివేముల, చాగలమర్రి మండలాల్లో విద్యుత్ ఉప కేంద్రాలకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అవుకు రెండో టన్నెల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలు చేపట్టారు. టిడిపి మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. వైసిపి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. పలు ప్రాంతాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఓటరు నమోదు ప్రక్రియలో

తప్పులకు ఆస్కారమివ్వద్దు

- బిఎల్‌ఒలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితాలో పొందుపరచాలని, ఓటరు నమోదు ప్రక్రియలో తప్పులకు ఆస్కారమివ్వద్దని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ బిఎల్‌ఒలను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిఎల్‌ఒల రిజిస్టర్‌లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్‌ఒలు ప్రొసీజర్ ప్రకారం క్లెయిమ్‌లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఫైల్ చేసుకుని రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ తనిఖీ సమయంలో ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లినట్లు నిర్ధారణ అయితే సంబంధిత బిఎల్‌ఒలపై చర్యలు తప్పవన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం లేకుండా ప్రతి చిన్న అంశాన్ని సీరియస్‌గా తీసుకొని రికార్డుల మేరకు ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో బిఎల్‌ఒల రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

శ్రీశైలంలో మరిన్ని పార్కింగ్ స్థలాలు

- ట్రాఫిక్ సమస్య నివారణకు ఏర్పాటు : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మరిన్ని పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చెయ్యాలని దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను కార్యనిర్వహణ అధికారి పెద్దిరాజు ఆదేశించారు. కార్తీక మాసం సందర్భంగా శని, ఆది, సోమ వారాలలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. శనివారం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర పరిధిలో అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం కూడలి, ఘంటామఠం కూడలి, విభూతి మఠం కూడలి, వలయరహదారి, పాతాళ గంగ రోడ్,పాతాళ గంగ పాత మెట్లురోడ్, శివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ తదితర వాటిని పరిశీలించారు. ఇఒ మాట్లాడుతూ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం కూడలి వద్ద, ఘంటా మఠం కూడలి, విభూతి మఠం కూడలి రహదారులను ఇరువైపులా వీలైనంత వెడల్పు చెయ్యాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విభూతి మఠం, రుద్రాక్ష మఠంల వద్ద ఉన్న స్థలంలో ల్యాండ్ స్కేపింగ్ చేసి ఉద్యానవనంను ఏర్పాటు చెయ్యాలన్నారు. పుష్కరిణీ సమీపంలో ఉన్న శంకరవనం (రాక్ గార్డెన్)లో భక్తులు సులభంగా ప్రవేశించేందుకు ప్రవేశద్వారాన్ని ఏర్పాటు చెయ్యాలన్నారు. క్షేత్ర పరిధిలో రహదారులకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని సూచించారు. క్షేత్ర పరిధిలోని కూడళ్ల వద్ద సూచిక బోర్డులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చెయ్యాలని చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ అతిథి గహం కూడలి వద్ద జల్లు స్నానం ఏర్పాటు చెయ్యాలన్నారు. మహా శివరాత్రి, ఉగాది పర్వదినాల్లో భక్తులకు ఉపయోగ పడుతుందని తెలిపారు. యాంపిథియేటర్ వద్ద ఎడమ వైపున పార్కింగ్ ఐలాండ్ ఏర్పాటు చెయ్యాలన్నారు. శివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద 2 లక్షల సామర్థ్యం గల సంపును ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లు రామకృష్ణ, మురళీధర్ రెడ్డి, డిఇలు చెంద్రశేఖర్ శాస్త్రి, సుబ్బారెడ్డి, శ్రీశైల ప్రభ ఎడిటర్ డా.అనిల్ కుమార్, ఉద్యానవన విభాగం నుండి లోకేష్, ఏఇలు పాల్గొన్నారు.

పార్కింగ్ కోసం స్థలాలను పరిశీలిస్తున్న ఇఒ పెద్దిరాజు

డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అంబటి గురువి రెడ్డి

అభివృద్ధిని చూసి అండగా నిలవండి : వైసిపి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

సిఎం జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, కొనసాగుతున్న సంక్షేమాన్ని చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండలంలోని బెలుం గ్రామంలో ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి వైసిపి నాయకులతో కలసి పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని లబ్ధిదారులకు రూ. 34.15 కోట్ల పైగా లబ్ధి చేకూరిందని తెలిపారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్లు కోసం మాయమాటలు చెప్పే వారికి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ బుక్లెట్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి బాచం మహేశ్వర రెడ్డి, మొలక హుస్సేన్ యాదవ్, దస్తగిరి సుబ్బరాయుడు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామికి విశేష పూజలు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నల్లగట్ల వెంకటేశ్వర్లు, కేసి నరసింహులు, సత్యనారాయణ, జగదీష్, రాజేష్, రాచమడుగు సతీష్, లింగం శీను, తదితరులు లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకం, ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. భక్తులకు భోజన వసతి కల్పించారు. పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

గుట్టకొండ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు చేస్తున్న నిర్వాహకులు

జగనన్నతోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

సంక్షేమ పథకాల అమలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం అవుకు పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మండల ముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డితో కలిసి రాజవీధి, కుమ్మరిదిడ్డి, తేరువీధి ప్రాంతాల్లో పర్యటించారు. గడపగడపకు తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ చల్లా విజయ్ భాస్కర్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచి దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** సమస్యలు పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి తెలిపారు. మండలంలోని నరసాపురం, తిప్పారెడ్డిపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలోని ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమాల కరపత్రంలోని లబ్ధి పొందిన పథకాలను ప్రజలకు వివరించారు. పలు కాలనీలో ప్రజలు ఇళ్ల స్థలాలు, గృహాలు, గృహ నిర్మాణ బిల్లులు, సిసి రోడ్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాధవి, వైసిపి మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ పాణ్యం నాగేష్, సింగిల్ విండో అధ్యక్షుడు నాగేశ్వర రెడ్డి, నాయకులు దేవగుడి జాకీర్ హుస్సేన్, డీలర్ కిట్టు, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్, ఎస్సై నిరంజన్ రెడ్డి, ఏఎస్ఐ శోభన్ బాబు, ఆయా శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** అర్హత కలిగిన గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వెల్లువలా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి అన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు క్రాంతి నగర్‌లో 185వ రోజు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల ఈ నాలుగున్నరేళ్లలో అందిన లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైసీపీ నాయకులు రామ సుబ్బారెడ్డి, మనీ మోహన్ రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డి, నల్లగట్ల రామిరెడ్డి, శంకర్ రెడ్డి, లక్ష్మీప్రసన్న, సుభాన్, మున్నా, శేసిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, రహంతుల్లా, అంజి, గన్ని కరీం, అధికారులు పాల్గొన్నారు.

అవుకు : సంక్షేమ పథకాల బుక్ లెట్‌లు అంద జేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చల్లా విగ్నేశ్వర్ రెడ్డి

రుద్రవరం : బుక్‌లెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల

నంద్యాలలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే

పిల్లలను పాఠశాలలకు పంపాలి : ఎంఇఒలు

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండలంలో బడికి రాకుండా ఇంటి వద్దనే ఉంటున్న విద్యార్థులను పాఠశాలలకు పంపేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖ అధికారులు శ్రీధర్ రావు, వెంకటేశ్వర్ రెడ్డిలు తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో కలిసి అవుకు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలో 362 మంది విద్యార్థిని విద్యార్థులు బడికి రాకుండా ఉండడంతో వారికి అవగాహన కల్పించి బడికి వచ్చేలా ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరువులను ఎండబెడుతున్న అసమర్ధ ప్రభుత్వం

- బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రైతులకు ఆధారమైన చెరువులు అసమర్ధత వైసిపి ప్రభుత్వం వలన ఎండిపోతున్నాయని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే కాటసాని తిమ్మానాయని పేట చెరువును ఎండబెట్టి చుట్టు ప్రక్కల గ్రామాల రైతులను కరువుకోరల్లోకి నెడుతున్నారని మండిపడ్డారు. శనివారం మండలంలోని తిమ్మానాయిని పేట, పెద్ద వెంతుర్ల గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, ప్రజావేదిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, ఐవి పక్కిరారెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తిమ్మానాయిని పేట చెరువు నిండితే 3 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించవచ్చని, కానీ ఈ అసమర్ధ ఎమ్మెల్యే చేతకాక చెరువును నింపలేకపోతున్నారని విమర్శించారు. నాడు టిడిపి ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తే దాదాపు 10 వేల ఎకరాలకి పైగా ఉపయోగం పడుతుందని జిఒ విడుదల చేసి, సర్వే కూడా పూర్తి చేస్తే ఈ అసమర్ధ ఎమ్మెల్యే లిఫ్ట్ ఇరిగేషన్‌ని తుంగలోకి తొక్కారని అన్నారు. 5 నెలలల్లో టిడిపి ప్రభుత్వం రావడం ఖాయమని, తిమ్మనాయనిపేట లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిసి అభిమానులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా పేర్కొన్నారు. పట్టణంలోని గోపాల్ నగర్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, గౌండ బాబు, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి

ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పురపాలక సంఘంలో గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న పారిశుధ్య కార్మికుడు బొందెల రాజశేఖర్ (54) అనారోగ్యం కారణంగా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందారు. విషయం తెలిసిన కమిషనర్ ఏవి రమేష్ బాబు పట్టణంలోని రాజశేఖర్ స్వగృహానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ. 15 వేలు అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే వైసిపి పట్టణ ఇన్చార్జ్ గోపవరం నరసింహారెడ్డి పాల్గొని భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైయస్సార్ బీమాలో భాగంగా తక్షణ సాయంగా రూ. 10 వేలు కౌన్సిలర్ రత్నాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఏఈ సురేంద్ర నాథ్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సునీత, బాలస్వామి యేసు, అరుణ్, వసంత , అపర్ణ, సురేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

సుబ్బరాయుడు స్వామి సన్నిధిలో రాష్ట్ర పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్

ప్రజాశక్తి - పాణ్యం : పాణ్యం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్బారాయుడు స్వామి వారిని రాష్ట్ర పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారితో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు జరిపించి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డిఈఈ గంగాధర్, ఈఈ బాషా, ఇంజినీరింగ్ అసిస్టెంట్ విద్య, ఆలయ అధికారులు సుబ్బారెడ్డి, అర్చకులు కిట్టయ్య స్వామి పాల్గొన్నారు.

రైతులతో చర్చిస్తున్న ఆర్‌డిఓ శ్రీనివాస్,నేషనల్ హైవే ఈఈ

రహదారి స్థల పరిశీలన

ప్రజాశక్తి - చాగలమర్రి

కడప జిల్లా ప్రొద్దుటూరు నుంచి చాగలమర్రి హైవేకు అనుసంధానం చేసే నేషనల్ హైవే 440 రహదారిలో భూములు కోల్పోతున్న స్థలాన్ని నంద్యాల ఆర్‌డిఓ శ్రీనివాస్, నేషనల్ హైవే ఈఈ భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 440 రహదారి నిర్మాణంలో భాగంగా 252/3 సర్వే నెంబర్‌లో 4 రైతులకు సంబంధించిన 59 సెంట్లు భూమిని కోల్పోతున్నారన్నారు. ఈ రహదారి నిర్మాణంలో తమ విలువైన భూములు కోల్పోతున్నామంటూ సంబంధిత రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ల ప్రత్యేక క్యాంపును పరిశీలించి బిఎల్‌ఓలకు తగిన సూచనలను సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దారు సుభద్రమ్మ,ఎన్‌హెచ్ ఏఈ సురేంద్రా రెడ్డి, డిటి శ్రీనివాసులరెడ్డి,మండల సర్వేయర్ మద్దిలేటి,విఆర్‌ఓలు శ్రీనివాసులు, వెంకటరామిరెడ్డి,రైతులు,పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ప్యాపిలి

మృతదేహాన్ని తరలిస్తున్న పోలీసులు

పోదొడ్డి గ్రామ సమీపాన రోడ్డు ప్రమాదంలో వీరయ్య నాయక్ (45) మృతి చెందాడు. శనివారం సాయంత్రం కర్నూల్ నుంచి అనంతపురం వైపు వెళు_న్న బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న శంకర్ నాయక్, వీరయ్య నాయక్ వాహనం పంచర్ కావడంతో రోడ్డు పక్కన నిలబడి పోయింది. వీరయ్య నాయక్ వాహనం దిగి డివైడర్ మీద కూర్చొని ఉన్నాడు. అటుగా కర్నూలు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న లారీ బొలెరో వాహనాన్ని తప్పించబోయి డివైడర్ మీద కూర్చున్న వీరయ్య నాయక్‌ను ఢీకొట్టింది. మృతుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తమ్ముడు శంకర్ నాయక్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మృతి చెందిన హరికృష్ణ

ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపంతో యువకుడు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వల్లపు చిన్న పెద్ద రాజు చిన్న కుమారుడు వల్లపు హరికృష్ణ (16) ఉదయం ఆదినారాయణ కొడుకు బత్తుల ప్రసాద్ డ్రైవర్‌గా ఆదినారాయణ వారి ట్రాక్టర్‌కు గోడ రాళ్లు లోడ్ చెయ్యడానికి వెళ్ళాడు. రాళ్లు లోడ్ చేసుకొని మెయిన్ రోడ్డు ఎక్కి తాడిపత్రి వైపునకు వెళ్తుండగా అంకిరెడ్డిపల్లె సమీపంలో గల సబ్ స్టేషన్ వద్దకు రాగానే ట్రాక్టర్ డ్రైవర్ ప్రసాద్ ట్రాక్టర్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో కుదుపులకు ఇంజన్ వద్ద కూర్చున్న హరికృష్ణ పట్టు కోల్పోయి కింద పడడంతో టైరు ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటరు జాబితాను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ఆర్‌డిఓ తనిఖీ

ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ఆర్‌డిఓ ఎం దాస్ శనివారం తనిఖీ చేశారు. మండలంలోని ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను దగ్గరుండి పరిశీలించి ఓటర్ నమోదుకు వచ్చిన వారిని ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు అందరూ ఓటర్ నమోదు తప్పకుండా చేయించుకోవాలన్నారు.

పాములపాడు : మండలంలోని ప్రత్యేక ఓటర్ నమోదు నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ దాసు శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు కొత్త ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆర్డిఓ సూచించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికీ ఓటర్ నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రత్న రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు వివరాలు వెల్లడించని పగిడ్యాల అధికారులు..

మండలంలో ప్రత్యేక ఓటర్ నమోద కేంద్రాలలో ఎంత మంది ఓటర్ నమోదు చేసుకున్నారని వివరాలు అడిగితే పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది స్పందించడం లేదు. వివరాలకు ఫోన్లు చేసే అధికారులు మండలంలో ఎంతమంది ఓటరు నమోదు చేసుకున్నారు వివరాలు కోరినా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపమేనని పలువురు చర్చించుకుంటున్నారు.

బ్రోచర్‌ను పంపిణీ చేస్తున్న రామలింగేశ్వర రెడ్డి

ప్రతి ఇంటికీ పథకాలు : వైసిపి

ప్రజాశక్తి - పాములపాడు

రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ, గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి పథకాలు అందుతున్నాయని మండల వైసీపీ అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి అన్నారు. తుమ్మలూరు, కృష్ణారావుపేట గ్రామాలలో 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఇళ్లపైన వైసిపి జెండాలను కట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మళ్లీ జగనన్నే రావాలని ప్రజలు దీవించా లని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, మధుర్, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోపాలం, వైసిపి నాయకులు చౌడయ్య, బంగారు బాష, జబ్బారు, మహానంది రెడ్డి, ప్రభా కర్, బాలునాయక్, హుస్సేన్, మధుసూదన్ రావు, ఎల్వి రమణారెడ్డి, ఓబన గౌడ, కమలాకర్, శేషు, ఎల్లా గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **కురుకుంద గ్రామంలో పల్లెనిద్ర .. ఆత్మకూర్ :** కురుకుంద గ్రామంలో వైసిపి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, సర్పంచ్ మహబూబ్ బీ, ఎంపీటీసీ రాజ్యలక్ష్మి, జెసిఎస్ కన్వీనర్ లక్ష్మి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, సింగిల్ విండో చైర్మన్ సురేష్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న అంగన్వాడీ సంఘం నాయకురాలు

అంగన్వాడీలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి - పాములపాడు

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని ఆ సంఘం నాయకురాలు శివలక్ష్మి, నాగమద్దమ్మ, నాగమ్మ డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ గోపీకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ వర్కర్లకు గ్రాట్యూటీ, కనీస వేతనం, రిటైర్మెంట్ వారికి ఐదు లక్షలు, డ్యూటీలో మరణించే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రిటైర్డ్ అయిన వారికి వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని, తదితర డిమాండ్లతో ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బేతంచర్ల

లారీ ప్రమాదంలో మృతిచెందిన బేతంచెర్ల పట్టణ దుర్గాపేట కాలనీవాసి ఆటో డ్రైవర్ బండారు రంగస్వామి కుటుంబానికి బేతంచర్ల ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆర్థిక సాయం అందజేశారు. శనివారం నాడు మృతుడు రంగసామికి భార్య లక్ష్మీదేవికి సిఐటియు నేతలు రూ.5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మద్దిలేటి స్వామి, రామాంజనేయులు, రాజు, రంగడు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలకు నాలుగు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,మండల కార్యదర్శి ఏవి.భాస్కర్ రెడ్డి,మెప్మా ఆర్పీల యూనియన్ ప్రధాన కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు.శనివారం స్థానిక టిఆర్ నగర్‌లో యూనియన్ అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను పొదుపు వైపు మళ్ళించడం ద్వారా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే గాక అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ వైపు వారిని మళ్లించి ప్రభుత్వం నుండి అందే రుణాలను,సంక్షేమ పథకాలను వారికి అందించడం ద్వారా వారికి పరిశ్రమల ఏర్పాటుకు,వ్యాపారాల నిర్వహణకు

తోడ్పాటును అందిస్తూ వారు స్వయం శక్తితో ఎదిగేందుకు,పేదరిక నిర్మూలనకు కషి చేస్తూ ప్రభుత్వ లక్ష్యం మేరకు పని చేస్తున్నారన్నారు.అయితే వారు మాత్రం చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను అతి కష్టం మీద నెట్టుకొస్తున్నారన్నారు.ఆ వచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు.ఇప్పటికే నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని,పని భారం తగ్గించాలని,రాజకీయ వేధింపులు ఆపాలని, ముఖ్యంగా ఒక ఆర్పికి సంబంధించిన సంఘాలలో సంబంధంలేని ఇతర ఆర్పీలు జోక్యం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ వాటి వల్ల జరిగే గొడవలకు మెప్మా అధికారులే కారణం అవుతున్నారని ఈ పద్ధతులు మార్చుకొని నిబంధనల ప్రకారం అధికారులు పని చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి జైనాబి,ఉపాధ్యక్షులు సరస్వతి,మహబూబ్ బి,సహాయ కార్యదర్శి కళ్యాణి,ఆర్పీలు చిన్న మహబూబ్బి,ఈరమ్మ, రాధ,సుధా,శశికళ,సౌందర్య, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- గిరిజన సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం ఐటీడీ ఏ పరిధిలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం డిమాండ్ చేశారు. శనివారం ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చినారుట్ల చెంచు గిరిజన మహిళలను కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం గూడెంలను సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులతో వై. ఆశీర్వాదం మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వై. ఆశీర్వాదం మాట్లాడుతూ శ్రీశైలం మేకల బండ, మాణిక్యమసెల,శిఖరం,భ్రమరాంబ చెంచు కాలనీ,మర్రిపాలెం, ఎర్రగురవ, నందిగూడెం, చెరువు గూడెం, బంధం బాయి,పెద్ద శ్యామ చెంచు గూడాలలో ఇప్పటికీ పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తు న్నారని చెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు కోట్లు ఖర్చు పెడుతున్న చెంచులలో మార్పు రావడం లేదని అన్నారు. పక్కాగృహాలు శిథిలావస్థకు చేరాయని, అవి చెంచు గిరిజను లకు నివాసయోగ్యంగా లేవని, అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకొని పోయి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం కార్యదర్శి కుడుముల వెంకటేశ్వర్లు, గంగయ్య, కొల్లమయ్య,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించండి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి - గడివేముల

ప్రజాసంకల్ప యాత్రలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గడిగరేవులలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి అంతకన్నా ప్రమాదకరమైన గ్యారెంటీ జిపిఎస్‌ను తీసుకుని రావడం దుర్మార్గమైన విధానమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి పాఠశాలల తనిఖీల సందర్భంగా విద్యార్థుల ముందు ఉపాధ్యాయులను, ఉపాధ్యాయుల ముందు జిల్లా విద్యాశాఖ అధికారులను అవమానకరంగా మాట్లాడడం, ప్రతి చిన్న విషయానికి చార్జి మెమోలు ఇవ్వడం సరికాదని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం తక్షణమే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని ఆయన కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని, ఒకటవ తేదీన జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వము ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్. మహబూబ్ బాషా, ఎ. నాగన్న, నంద్యాల జిల్లా కార్యదర్శి ఆవుల మునిస్వామి, గడివేముల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగాల బాలస్వామి, మానపాటి రవి, సీనియర్ నాయకులు ఎం. ప్రతాపరెడ్డి, కె. రాముడు, బి. రాంపుల్లారెడ్డి, మారెన్న, జి. శ్రీరాములు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర ఆచారి, మహిళా ప్రతినిధులు యు. కవిత, లక్ష్మీదేవి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు

టిడిపితోనే మైనార్టీల అభివృద్ధి : బుడ్డా

ఇస్లాం పేటలో బుడ్డా రాజశేఖర్ రెడ్డికి గజమాలతో స్వాగతం మైనార్టీలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

గత తెలుగుదేశం పాలనలోని మైనార్టీ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందని ఈ ప్రభుత్వం వాటిని తొలగించిందని శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఇస్లాంపేట వీధిలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి హాజరైన బుడ్డా రాజశేఖర్ రెడ్డికి నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు రేడియం నూర్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఇస్లాంపేట మహిళలకు టిడిపి ప్రవేశ పెట్టిన మిని మేనిఫెస్టోలో మహిళా అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ టిడిపి సెల్ జిల్లా అధ్యక్షుడు కరీముల్లా, టిడిపి నాయకులు ఫక్రుద్దీన్, అబ్దుల్లాపురం బాష, లాయర్ నూర్ మొహమ్మద్, షఫీ ఉల్లా, పస్పుల్ మున్నా, టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** వైసీపీ పాలనలో గంజాయి ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్రం తయారైందని, ప్రభుత్వ అసరమర్థత బట్ట బయలు అయిందని టిడిపి డోన్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్‌లు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఎస్సీ కాలనీలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం అంకిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రామసుబ్బయ్య, రామ్మోహన్ యాదవ్, చిన్న సుంకయ్య,నాగేంద్ర, చల్లావీర,రామాంజినే యులు, ప్రతాప్, శివ, రాజు,బాలరాంగన్న, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

మిని మేనిఫెస్టో పత్రాలు పంచుతున్న నాయకులు

బాలికలకు సమాన అవకాశాలివ్వాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

ప్రతిఒక్కరూ బాల బాలికలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని ఎపిఎం (ఏరియా కో ఆర్డినేటర్) పుల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు బాలికల చట్టాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గ్రామీణ ప్రాంతాల్లో బాల బాలికల మధ్య వ్యత్యాసాలు చూపుతున్నారని, బాలికలకు బాల్య వివాహాలు చేసి జీవితాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. సమాజంలో బాల బాలికలు ఇద్దరు సమానమని ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పిస్తే రాణిస్తారన్నారు. గ్రామాల్లో ఎక్కువ శాతం బాలికలను హింసకు గురి చేస్తున్నారని బాలికల పట్ల చిన్నచూపు చూడకుండా ఉండాలన్నారు. ఏపీ సెర్ప్ నుండి గ్రామ జల సంఘం కమిటీల ఏర్పాటు గురించి స్పెషల్ సిఎస్, సీఈఓ సెర్ప్ వారితో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఓబిలు చెన్నమ్మ, జ్ఞానమ్మ, సావిత్రి, హెచ్‌డిసీసీ, వివోఓబి, వివోఏలు, అకౌంటెంట్ పలువురు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

లైఫ్ యువ నేత్ర సేవా సమితి ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - బేతంచెర్ల

ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా బేతంచెర్ల పట్టణంలో ఆస్పత్రి నందు ఆరుగురు పేషెంట్లకు లైఫ్ యువ నేత్ర సేవా సమితి ఆధ్వర్యంలో ప్రోటీన్లతో కూడిన ఆహారం సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి నాయకులు మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం యువతి, యువకులు ఎయిడ్స్ పట్ల జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ యువ నేత్ర సేవా సమితి సభ్యులు డాక్టర్ సురేంద్ర, విజయ్ కుమార్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి

క్రీడల నిర్వహణలో పిఇటిలు కీలకపాత్ర

- ఆడుదాం ఆంధ్రాపై మున్సిపల్ చైర్మన్ సమీక్ష

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

క్రీడల నిర్వహణలో పిఇటిలు కీలకపాత్ర అని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. నందికొట్కూరు మండలంలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ మేనేజ్మెంట్లకు జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లకు శనివారం నందికొట్కూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ నందు 'ఆడుదాం ఆంధ్ర - 2023' సమీక్ష సమావేశం మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ నిర్వహించని విధంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో 51 రోజులపాటు 5 క్రీడాంశాల్లో ఈ క్రీడలు నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రీడల విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 24 వార్డు కౌన్సిలర్లు చాంద్ బాషా, 1వ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు, 11వ వార్డు ఇంఛార్జి రజనీ కుమార్ రెడ్డి, నంద్యాల, కర్నూలు జిల్లాల శాప్ కో-ఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వికలాంగురాలు మృతి

- వైఎస్ఆర్ బీమా ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఏడవ సచివాలయం పరిధిలోని 12వ వార్డులో వికలాంగురాలైన షాహిదా బీ (30) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, వెల్ఫేర్ సెక్రెటరీ జ్యోతి, వాలంటీర్ మీన వెళ్లి వైయస్సార్ భీమా కింద తక్షణ సహాయం పది వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరగా బాధితుల పిల్లలకు అందించాలని వైస్ చైర్మన్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వైస్ చైర్మన్ అంత్యక్రియలలో పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

ప్యాపిలిని కరువు మండలంగా ప్రకటించాలి : సిపిఐ

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్యాపిలిని కరువు మండ లంగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, సుంకయ్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతంలో సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దుచేసి ప్రభుత్వమే బరాయించాలని, వలసలలో నివారించే విధంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని పలు డిమాండ్లతో తాసిల్దార్ కార్యాలయం దగ్గరికి ర్యాలీగా వెళ్లారు. అక్కడ నుంచి రామకృష్ణాపురంకు సర్వేకు వెళ్తున్న తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ కారును అడ్డుకొని నినాదాలు చేయగా ఏమి చేయలేని పరిస్థితుల్లో ఆర్డీవోతో మాట్లాడికరువు మండలంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇవ్వగా ధర్నాను విరమించుకున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ డోన్ నియేజకవర్గ కార్యదర్శి అబ్బాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ కేశవులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి : సిఐ

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామాలలో రానున్న ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆత్మకూ రు సిఐ నాగభూషణం ఆదేశించారు. శనివారం పాములపాడు స్టేషన్ ఆయన తనిఖీ చేసి రికార్డుల ను పరిశీలించారు. గ్రామాలలో దొంగతనాలు జర గకుండా నిఘాను పెంచాలన్నారు. ఎస్సై జి అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న సిఐ నాగభూషణం

అదనపు కట్నం కేసు నమోదు

ప్రజాశక్తి - బనగానపల్లె

రామతీర్థం గ్రామానికి చెందిన తుపాకుల రమేష్ కుమార్తె దీప్తిని అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త రాజారవితేజ, బంధువులపై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి శనివారం తెలిపారు. వివరాలు.. రామతీర్థం గ్రామానికి చెందిన తుపాకుల రమేష్ కుమార్తె దీప్తికి నంద్యాల పట్టణానికి చెందిన రాజారవితేజతో 2020లో వివాహం జరిగింది. 10 తులాల బంగారం, 80 వేల కట్నం ఇచ్చారు. కొన్ని రోజుల తర్వాత ఇంకా అదనపు కట్నం తేవాలని దీప్తి భర్త రాజా రవితేజ, అతని జేజి నారాయణమ్మ, అతని అన్న నరేష్, తోడికోడలు సృజనలు ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించడంతో తుపాకుల దీప్తి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటర్ నమోదుపై అవగాహన

మాట్లాడుతున్న తహశీల్దార్ రాజశేఖర్ బాబు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు శనివారము ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు తహసిల్దార్ రాజశేఖర్ బాబు హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని, ఆన్లైన్లో కానీ, ఆఫ్లైన్లో కానీ నమోదు చేసుకోవడానికి భారత ఎన్నికల సంఘం అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కులో భాగంగా ఈవీఎం, నోటాను గురించి అవగాహన కల్పించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బిఎల్ఓ ఆఫీసర్ ఉంటారని వారి దగ్గరికి వెళ్లి సంబంధి ఁచిన అర్హత పత్రాలు సమర్పించి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, కళాశాల కరెస్పాండెంట్ వి ఎన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జాన్ ఏలిష బాబు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటు నమోదు చేసుకోవాలి

మహానంది : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని బిఎల్‌వోలు వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు, లింగమయ్య, తెలిపారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీసిల్దార్ జనార్దన్ శెట్టి సూచనల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం 8 పోలింగ్ బూతులలో నిర్వహించారు. బిఎల్‌వోలు మాట్లాడుతూ ఓటర్లలో మార్పులకు 3 దరఖాస్తులు, కొత్త ఓటరుకు 3 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో బిఎల్‌ఓలు వెంకట్రాముడు, ఝాన్సీ, అరుణ, మల్లికార్జున, చంద్రమోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

మంచి చేస్తున్నందుకే ధైర్యంగా ప్రజల్లోకి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గడివేముల

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి, మేలు చేస్తున్నందుకే ప్రజల్లోకి ధైర్యంగా వెళు_న్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని చిందుకూరు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కాటసాని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ వైసిపి నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, మేఘ నాథ రెడ్డి, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే గ్రామంలోని ఇంటింటికీ తిరిగి లబ్ధి పొందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.బీ చంద్ర శేఖర రెడ్డి,ఎంపీపీ నాగమద్దమ్మ, పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, నాయకులు వెంకటకృష్ణారెడ్డి, శివానం దరెడ్డి, ఎల్లారెడ్డి,రమేష్, రఘుమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మిత్రుడు డేరంగుల అఖిలేష్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం నందికొట్కూరు పట్టణ నిరాశ్రయుల వసతి గృహమునందు వృద్ధులకు జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి, ఆధ్వర్యంలో దాత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దేశెట్టి శ్రీనివాసులు, బజాజ్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బైక్‌కు దుండగులు నిప్పు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని భానుముక్కల టర్నింగ్ దగ్గర ఉన్న అభయ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద శుక్రవారం రాత్రి భానుముక్కల గ్రామానికి చెందిన రామోజీ నాయక్‌కు చెందిన పల్సర్ మోటార్ సైకిల్ విగ్రహం పక్కన పార్కింగ్ చేసి రామోజీ నాయక్ పక్కన ఉన్న రూములో నిద్రిస్తుండగా గుర్తుతెలియని సైకిల్‌కు నిప్పు అంటించి వెళ్లడంతో బైక్ పూర్తిగా కాలింది. ఈ ఘటనపై రామోజీ నాయక్ ఫిర్యాదు మేరకు ఎస్సై జి అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : సిరివెళ్ల గ్రామంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను నాయకులు పరిష్కరించారు. నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గంగుల నాని ఆదేశాలతో సిరివెళ్ల ఒకటో సచివాలయం కన్వీనర్ మంగలి బాల వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు కొత్త మోటర్‌ను తెప్పించి మంచినీటి కష్టాలను తీర్చారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు బసాపురం అబ్దుల్ సలాం, గ్రామ వైస్ సర్పంచి ఇంతియాజ్, సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్, గ్రామ పంచాయతీ అధికారులకు నాయి బ్రాహ్మణ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం : టిడిపి

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లి పట్టణంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు జరిగే ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు అత్తారు అన్ను కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని ఆర్ఆర్ ఫంక్షన్‌లో నేడు జరిగే ముస్లిం మైనార్టీ నాయకుల ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి ఎన్ఎండి ఫరూక్, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ రానున్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టిడిపి నాయకులు అత్తార్ అన్ను

హజ్ యాత్రపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఈద్గాహ్ మస్జిద్‌లో హజ్ యాత్రపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 22 మంది మహిళలు, పురుషులు ఆదివారం పవిత్ర ఉమ్రా (హజ్) యాత్రకు బయలుదేరనున్నారు. అందులో భాగంగా శనివారం ఎమ్మెల్యే సతీమణి సారిక బ్రిజేంద్రారెడ్డి వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఉమ్రా యాత్రలో ఆళ్లగడ్డ నియోజక ప్రజల క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఆళ్లగడ్డ టౌన్ కన్వీనర్ గోపవరం నర్సింహా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, లాయర్ సరితా రెడ్డి, వైసిపి నాయకులు గంగుల రామిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, అల్లబకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల గైర్హాజరు ఉండరాదు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో 100 శాతం పూర్తయి విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థులు గైర్హాజరు కాకుండా ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బడి ఈడు పిల్లలు పాఠశాలల్లో నమోదుపై జిల్లా అధికారులు, సంబంధిత విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5-18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడి బయట ఉండకుండా పాఠశాలల్లో లేదా ఓపెన్ స్కూల్లో లేదా నైపుణ్యాభివద్ధి సంస్థ ఏదో ఒక విద్యాసంస్థలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిఈఆర్ సర్వేపై త్వరలో కేంద్ర బృందం వెరిఫికేషన్ వున్న నేపథ్యంలో ముందస్తు సర్వేపై (ప్రీ సర్వే) జిల్లా అధికారులను మండల స్పెషల్ అధికారులుగా నియమించామన్నారు. ప్రతి మండల స్పెషల్ అధికారి తమ పరిధిలోని బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు 30 గృహాలను ర్యాండమ్ తనిఖీ చేసి సూచించిన ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే గుర్తించిన పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లో అధిక మంది విద్యార్థులు డ్రాపవుట్స్ ఉన్నట్టు తెలుస్తోందని, ఈ మేరకు సంబంధిత మండల స్పెషల్ అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలను భాగస్వామ్యం చేసి బడి మానేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంఈఓలు, పాఠశాల హెడ్మాస్టర్లతో ఏర్పాటైన మండల బృందాలు వాలంటీర్లను అనుసంధానం చేసుకొని బడిఈడు పిల్లలపై జల్లెడ పట్టి తిరిగి పాఠశాలల్లో చేర్పించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిఇఒ సుధాకర్ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, భూగర్భజల శాఖ డిడి రఘురాం, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, మండలాల నుండి సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

రాష్ట్రాల మధ్య జలవివాదం దురదృష్టకరం

- రాయలసీమ సాగునీటి సాధన సమితి

ప్రజాశక్తి - నంద్యాల

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం జరగడం దురదృష్టకరమని, ఈ వివాదానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించి ఎపి రాష్ట్ర విభజన చట్టంలో చాలా స్పష్టంగా పేర్కొన్నారని,నీటి పంపకాలకు సంబంధించి 60 రోజుల లోపుల విధివిధానాలను ప్రకటించాలని చట్టంలో వుందని తెలిపారు. అయితే విభజన జరిగిన ఏడు సంవత్సరాల తరువాత 2021లో విధానాలు ప్రకటించడం, తదనంతరం నేటికి రెండున్నర సంవత్సరాలైనా వీటిని అమలు పరచకపోవడం తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ తమ రాజకీయ లబ్ది కోసం, ఎన్నికలలో గెలుపే పరమావధిగా రాజకీయ స్వార్థంతో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడానికి పూనుకుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ప్రాజెక్టులకు సంబం ధించి నీటి హక్కులను కాపాడుతూ నీటి నిర్వహణకు సంబంధించి పూర్తి బాధ్యతలను తక్షణమే కృష్ణా నది యాజమాన్య బోర్డు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో నీటి పంపకాలకు సంబంధించి స్పష్టంగా వున్నప్పటికీ ఆ చట్టాన్ని కాదని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 6న చీకటి చట్టాన్ని తీసుకురావడం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు పెట్టడమేనని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆ చీకటి చట్టాన్ని ఉపసంహరించి విభజన చట్టంలో పేర్కొన్న నీటి హక్కులను కాపాడాలని కోరారు.

కెసి కెనాల్ అధికారులకు రైతులు సన్మానం

ప్రజాశక్తి - గడివేముల

పంట పొలాలు ఎండిపోతున్న సమయంలో పదిరోజుల పాటు కేసీ కెనాల్‌కు సాగునీరు అందించిన అధికారులను రైతులు సన్మానించారు. మండలంలోని గడిగరేవుల, తిరుపాడు, కొరమద్ది గ్రామాలకు చెందిన రైతులు శనివారం కేసీ కెనాల్ కార్యాలయానికి వెళ్లారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఈఈ తిరుమలేష్ రెడ్డి, డీఈ సుబ్రమణ్యం రెడ్డి, జేఈలు విజయ్ కుమార్, రాధాకృష్ణలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలు అవసరమైన సాగునీరు అందించడంతో దిగుబడులు బాగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సురేంద్ర నాథ్‌రెడ్డి, రమణ మూర్తి, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కెసి కెనాల్ అధికారులను సన్మానిస్తున్న రైతులు

జనవరిలో పిఎం కిసాన్ 16వ విడత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పిఎం కిసాన్ 16వ విడత మొత్తం రూ.2000 అర్హత గల రైతులందరికీ వారి ఖాతాలలో జనవరి నెలలో జమ అవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వారి గ్రామంలోని ఆర్‌బికెలోని గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి ఒటిపి పద్ధతి ద్వారా ఈకేవైసీ చేయించుకోవచ్చని, సమీప కామన్ సర్వీస్ సెంటర్లలో వేలిముద్ర ద్వారా కూడా ఈ కేవైసీ చేయించుకోవచ్చని పేర్కొన్నారు. ఎన్సీసీఏ బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింకు చేసుకోవాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకానికి ఆధార్ లింకు చేసుకోకుంటే విఆర్ఓని సంప్రదించి వెబ్ ల్యాండ్‌కు ఆధార్ లింకు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ నెల 20న పిఎం కిసాన్ పోర్టల్ నిలిపివేస్తారని, కావున ఇప్పటివరకు ఈకేవైసి చేయించుకొని రైతులందరూ త్వరితగతన చేయించుకోవాలని తెలిపారు.

పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల : నెల్లూరు నగరంలో డిసెంబర్ 15, 16, 17వ తేదీలలో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర 23వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ శనివారం స్థానిక కార్యాలయంలో మహాసభలు పోస్టర్లు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న జరిగే బహిరంగ సభలో ఎపి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. విద్యార్థులు, మేధావి వర్గాలు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, న్యాయవాదులు, వైద్యులు, అన్నీ వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

యాదవులను అభివృద్ధి చేసింది టిడిపినే

- నాడు ఇదేళ్లలో రూ. 278 కోట్లు ఖర్చు : మాజీ మంత్రి ఎన్ఎండి.ఫరూక్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

యాదవులను అన్ని విధాలా అభివద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయేనని, నాడు టిడిపి హయాంలో యాదవుల కోసం ఇదేళ్లలో రూ. 278 కోట్లు ఖర్చు చేశామనిమాజీ మంత్రి, టిడిపి నంద్యాల అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర బిసి యాదవ సాధికార సమితి అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్ సారథ్యంలో నంద్యాల నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయ గౌరీ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో టిడిపి హయాంలోనే మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించామని తెలిపారు. యాదవ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత, గ్రూప్ రుణాలు, గొర్రెల కాపరులకు చంద్రన్న భీమా, చదువుకున్న యువతకు ఉద్యోగ కల్పన, విదేశీ విద్యా దీవెన, పెళ్లి కానుక తదితర పథకాలను బీసీలకు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. కావున టిడిపికి యాదవ సోదరులు అండగా నిలబడి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, సీనియర్ నాయకులు ఏవి.సుబ్బారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది తులసిరెడ్డి, మైనార్టీ నాయకులు వాహిద్ హుస్సేన్, బిసి సెల్ అధ్యక్షులు బెస్త మల్లికార్జున, గురప్ప యాదవ్, రాంమోహన్ యాదవ్, కోదండ రామయ్య యాదవ్, పోతుల రవి కుమార్, ముఖ్య నాయకులు, యాదవ సంఘం ప్రజలు పాల్గొన్నారు.

వంద రోజుల ఉపాధి పని దినాలు కల్పించాలి

ప్రజాశక్తి - రుద్రవరం

ఆయా గ్రామాలలో ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి పని దినాలు కల్పించాలని అంబుడ్స్ పర్సన్ అధికారి డాక్టర్ సురేంద్ర కుమార్ తెలిపారు. శనివారం రుద్రవరం సచివాలయం పరిధిలో జరిగిన ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి పనులు సంబంధించి ఫిర్యాదు బాక్సును పరిశీలించారు. అనంతరం హార్టికల్చర్ రైతులు, ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఎవరైనా గ్రామాలలో తమకు ఉపాధి పనులు చూపెట్టాలని కోరిన వెంటనే 100 రోజుల ఉపాధి పనులను కల్పించాలని అధికారులకు సూచించారు. ఉపాధి ఏపీడి సాంబశివరావు, ఈసీ సుబ్బన్న, టెక్నికల్ అసిస్టెంట్ రామచంద్రారెడ్డి, గణ మద్దిలేటి, రమేష్ బాబు, కరీముల్లా, హరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

విద్యుత్ సబ్ స్టేషన్‌లో కెపాసిటర్ బ్యాంక్ ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలం పరిధిలోని హరినగరం విద్యుత్ సబ్ స్టేషన్‌లో కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ రవికాంత చౌదరి, మండల విద్యుత్ అధికారి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ కెపాసిటర్ బ్యాంకు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. నాణ్యమైన విద్యుత్ రైతులకు అందుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులకు ఏదైనా సమస్య ఉంటే మండల విద్యుత్ అధికారి తెలిపితే పరిష్కరిస్తారన్నారు. రైతులు, వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేస్తున్న అధికారులు

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - రుద్రవరం

ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బూత్ లెవెల్ సూపర్వైజర్ రామ్ రంజిత్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు బూతు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. నూతన ఓటు నమోదుతో పాటు కార్డులో మార్పు చేర్పులను కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. వీఆర్వో యువకాంత్, బిఎల్‌వోలు, గ్రామ సేవకులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మద్దిలేటి స్వామి ఆలయ ఆదాయం రూ.5.67 లక్షలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలం గ్రామ పరిధిలో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్ల ఆలయానికి స్వామివారి ప్రసాదం, గండ దీపాలు, మ్రొక్కుబడులు, రూము బాడుగలు, చిన్న వ్యాపారస్తుల అంగళ్ళ రుసుములు, కేశఖండనం, మొదలగు కార్యక్రమాల ద్వారా రూ.5,67,736 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయం కార్య నిర్వహణ అధికారి పాండురంగారెడ్డి, చైర్మన్ సీతా రామ చంద్రుడు శనివారం తెలిపారు.

ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని సందర్భంగా ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆలయ పరిసర ప్రాంతాలలో జంతుబలిని నిషేధించడం జరుగుతుందని వారు తెలిపారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మృతి చెందిన గుర్తుతెలియని అనాధ శవానికి జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, దేశెట్టి శ్రీనివాసులు, బజాజ్ రంగస్వామి, రమేష్, అరుణ్, నాగేంద్ర, అబ్దుల్లా, పోలీస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమాజ్ కొండను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

అవుకు పట్టణంలోని ముస్లిములకు సంబంధించిన నమాజ్ కొండను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిముల సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ముస్లింల స్మశాన వాటికకు ప్రహరీ గోడ, ఈద్గాకు ప్రహరీ గోడ కావాలని స్థానిక వైసిపి నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ద్వారా తనను సంప్రదించారని, ఈ మేరకు ముస్లింల సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ప్రహరీ గోడను నిర్మించేందుకు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు, సంబంధిత ఇంజనీర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నమాజ్ కొండను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చల్లా విగ్నేశ్వర్ రెడ్డి

ఆడుదాం-ఆంధ్రా రిజిస్ట్రేషన్ వేగవంతం చెయ్యండి

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కిషోర్

- మున్సిపల్ కమిషనర్ కిషోర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 15 నుండి జరుగబోయే "ఆడుదాం ఆంధ్రా -2023" క్రీడలను సచివాలయ స్థాయిలో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశంలో నంది కొట్కూరు పట్టణానికి చెందిన 14 సచివాలయాల వార్డు వాలంటీర్‌లకు నందికొట్కూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు జై కిసాన్ పార్కు నందు శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలపరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు వాలంటీర్లకు ఆడుదాం ఆంధ్రా-2023 షెడ్యూల్, నగదు బహుమతి, నియమ, నిబంధ నలు వివరించారు. అనంతరం ప్రాథమిక శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ కిషోర్ మాట్లాడుతూ క్రీడాకారుల, ప్రేక్షకుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని వాలంటీర్లను ఆదేశించారు. 15 సంవత్సరాలు పైబడిన పురుషులు, మహిళలు క్రీడల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మరియు కర్నూలు జిల్లాల శాప్ కో-ఆర్డినేటర్‌లు స్వామిదాసు రవి కుమార్, శ్రీనాథ్ పెరుమాళ్ళ, నియోజక వర్గ ఇంఛార్జి డోరతి, మండల ఇంఛార్జి వీరన్న, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాలేజి ఫిజికల్ డైరెక్టర్ ఆసిఫ్, ఫిజికల్ డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 10లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ శివరామయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 51 రోజుల పాటు సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రికెట్, వాలీ బాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు వుంటాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సచివాలయంలో తమ ఆధార్ నెంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. లేదా 1902కు కాల్ చేసి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. **కొలిమిగుండ్ల :** 'ఆడుదాం-ఆంధ్రా' కార్యక్రమంలో పాల్గొనే వారు ఈ నెల 10లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ సాయికృష్ణ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న బనగానపల్లె ఎంపీడీవో శివరామయ్య